# టెలిఫోన్ అమ్మాయి

## ఎస్. సావిత్రి మోహన హరి

జీవితంలో పెళ్ళి చేసుకుంటే ప్రేమించిన తర్వాతేగానీ పెళ్ళి జరగాలి. ఇది సూరిబాబు స్లోగన్. కానీ, వాళ్ళ నాయన మాత్రం ''స్లో'' అనేదాన్ని దూరంగా నెట్టేసి గన్ మాత్రం చేత బట్టి వనజని తన కోడలిగా తెచ్చుకున్నాడు.

ప్రతిఫలంగా ఆ పిల్ల తండ్రి అడ్డమైన వాళ్ళకి గడ్డిపెట్టి సూరిబాబుని ఉన్న ఫలంగా టెలిఫోన్ ఆపరేటర్‌గా మార్చేసి టెలిఫోన్ భవన్‌లో అడుగుపెట్టేలా చేశాడు.

అప్పుడు సూరిబాబు ఏడ్వలేదు. ఎగిరి గంతేశాడు.

''ఛలో హైదరాబాద్'' అని బయల్దేరాడు. తన కలలను పండించుకునే అనువైన స్థలాన్ని చూసి మురిసిపోయాడు. నెలరోజులు లిఫ్టు ఎక్కకుండా ఐదంతస్థుల టెలిఫోన్ భవనంలో క్రింది నుంచి పైకి, పై నుంచి కిందికి తెగ తిరిగాడు.

అప్పుడు కనిపించింది సత్య!!!! అందమంటే అట్లా ఉండాలనుకున్నాడు. తన హృదయాన్ని ఓ ''మైక్రోవేవ్ ఛానల్''గా మార్చుకుని తన ప్రేమని ''పల్స్‌కోడ్ మాడ్యులేషన్''లో ట్రాన్స్‌మిట్ చేసుకుంటూ పిచ్చిపిచ్చిగా, నీడలా ఆమె బాడీగార్డులా తిరగడం మొదలెట్టాడు.

సత్యని తల్చుకుని ఎన్నెన్నో కలలు కన్నాడు. ఆ కలలో—

సత్య తలుపు దగ్గర నిల్చుంది. పాలరాతి బొమ్మలా, మరబొమ్మలా, వొంపులు తిరిగిపోతూ ఆమె చిరునవ్వులు చిందిస్తుంటే పువ్వు పువ్వులు విరిసినట్లున్నాయి.

ఆమె చేతులు చాపింది. మత్తెక్కిన ఆ కనుకొలకుల్లో మధురమైన కోరికలు మతిపోతులా కవ్విస్తున్నాయి. గిలిగింతలు పెడుతున్నాయి.

మంచం మీద కూర్చున్న సూరిబాబు గుండె దడదడ కొట్టుకోసాగింది.

సంతోషం... ఆవేశం... నరాలను చిట్లించి వేసే కోరిక... ఇంకా ఏవేవో ఒక్కుమ్మడిగా అతన్ని ముట్టుముట్టాయి.

సూరిబాబు లేవాలని ప్రయత్నించాడు. లేవలేక పోయాడు.

ఫక్కున నవ్విందామె.

దగ్గరకు వచ్చింది.

జాజిమల్లెల సువాసన గుప్పుమంది.

అతను ఆమెను దగ్గరికి లాక్కున్నాడు.

గిలిగింతలు పెట్టే ప్రతిచోటా అతని చేతులు సుతారంగా కదులుతున్నాయి. అతని చెంపలు ఆమె చెక్కిళ్ళ మీద అటూ—ఇటూ ఒత్తుకుపోతున్నాయి.

ట్రింగ్...ట్రింగ్...ట్రింగ్...

సూరిబాబు దిగ్గున లేచాడు. కలే!!

టైంపీసు నెత్తిమీద కోపంగా దెబ్బ కొట్టాడు. జివ్వుమంటున్న నరాల ఒత్తిడికి తాళలేక బాత్‌రూమ్ వైపు నడిచాడు.

అప్పలా సత్య తలొంచుకుని వెళ్ళినప్పుడు ఇంటికొచ్చి జుట్టు పీక్కున్నాడు. మరోసారి అలా తలెత్తి తన వైపు చూసి వెళ్ళినప్పుడు... అప్పుడు... చొక్కా గుండీలు విప్పుకుని గుండెల మీద — ఆనందం పట్టలేక బాదుకున్నాడు.

ఆ అందాలరాశి, ఒప్పులకుప్ప, నిన్నటి రోజున అలవోకగా చూసి నవ్వినందుకు... నిప్పుల కుంపటిపైన కూర్చున్నట్లు ఒళ్ళంతా సలసలమని కాగిపోయే కల వచ్చింది.

పగటి కల నిజమౌతుందని అతని గట్టి నమ్మకం.

ఆ నమ్మకంతోనే ఆ రోజు మరికాస్త ధైర్యం చేసి ఆమె ప్రక్కన నడుస్తూ ''హలో'' అన్నాడు.

జవాబుగా ఓ ముచ్చటైన చిరునవ్వు.

సడెన్‌గా తానొక కరుణాకర్, లేదా గోపి కాకుంటే చంద్ర గీసిన హీరో బొమ్మలా అయిపోయినట్లు గర్వపడ్డాడు సూరిబాబు.

ఆమె ఇల్లు దగ్గరయింది. ఏదైనా మాట్లాడాలి. ఆ రోజే ఆమె గుండెల్లో తన పర్సనాలిటీ చాటుకుపోవాలనే కాంక్ష అతని గుండెల్లో 'టెలిప్రింటర్' మోతలు మొదలయ్యాయి.

మాట్లాడరా, వెధవా! అని మనసు తిడ్తోంది పదేపదే. గొంతుమాత్రం పూడ్చుకుపోతోంది.

అతి కష్టంగా—

''నా పేరు సూరిబాబు — ఐమీన్ సూర్యనారాయణ'' అన్నాడు.

కిలకిలా నవ్విందామె. ఆ నవ్వే అతన్ని మంత్రముగ్ధునిలా చేసింది. ఇంటి ముందుకి రాగానే ''రండి కాఫీ త్రాగి వెళ్దురుగానీ'' అంది.

అంతే, సూరిబాబు ఆమె వెనకాలే ఇంట్లోకి వెళ్ళాడు.

సత్య ఒంటరిగా ఆ ఇంట్లో ఉంటుందని వగైరా వగైరా విషయాలెన్నో తెలుసుకున్నాడు. అలాంటి సందర్భంలో ఆమె ఏదో వంకతో క్రిందికి వంగటం ఎవరెస్ట్ శిఖరాలాంటి ఆమె వక్షోజాల మధ్య మిలమిల మెరుస్తున్న మాంగల్యాన్ని చూసి దిమ్మెక్కి పోయాడు సూరిబాబు.

సత్య వివాహితా!?

ఆమె నవ్వుతోంది. ఆ నవ్వులో ఉన్న అర్థాలు సూరిబాబుకి అర్థం కావటం లేదు.

అప్పుడు ఆమె చెప్పిన మాటలు అతన్ని నాంపల్లి రైల్వేస్టేషన్ దగ్గరకి పరుగెత్తుకుని పోయేలా చేశాయి.

సూరిబాబు ''రాయలసీమ'' ఎక్స్‌ప్రెస్‌లో కూర్చున్నాడు. అతని చెవుల్లో ఇంకా అవే మాటలు గింగురుమంటున్నాయి.


''సూరిబాబూ! నాకేం తక్కువయింది. మావారు నన్ను ఒంటరిగా వేసి మరోచోట ఉద్యోగం చేస్తున్నారు. సరే బాగానే వుంది. కానీ నన్ను నిర్లక్ష్యం చేస్తూ అక్కడ మరో అమ్మాయితో కులుకుతున్నాడు..రెండు, మూడు నెలల్లో తీసుకెళ్తానని చెప్పి తప్పించుకుంటున్నారు. నేనేం తక్కువదాన్నా? ఆయనకి నా మీద ధ్యాస లేనప్పుడు నేనెందుకు బాధ పడాలి? లెట్ హిమ్ గోటూ—హెల్! నన్ను మీరు లైక్ చేస్తున్నారు. నేను మిమ్మల్ని లైక్ చేస్తున్నాను. భార్యని కాదని విలాసంగా బతికేమా ''ఆయన లాంటి వాళ్ళకి ఇదే శాస్తి'' కమాన్ డియర్...

''కమాన్...డి...య...ర్...''

అది సత్యగొంతులా కాకుండా వనజ గొంతులా వినిపించి దిగ్గున లేచి నిల్చున్నాడు సూరిబాబు.

తోటి ప్రయాణీకులు తనవైపు అదోలా చూస్తున్నారని గమనించి మళ్ళీ సీటులో కూర్చున్నాడు.

ఇహ — సూరిబాబు ఆ తర్వాత ఏం చేశాడో




## జనరల్ నాలెడ్జి

(1) కౌటిల్యుడు ఏ రాజు ఆస్థానంలో మంత్రి?

(2) భారతదేశపు 5వ న్యూక్లియర్ రిసెర్చి రియక్టర్ పేరు ఏమి?

(3) ఖేత్రిలో కనుగొనబడిన లోహము.

(4) 'మెట మెర్పిక్ శిల' అని దేనిని అంటారు.

(5) కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన మహిళ పేరు ఏమి.

(6) 'లేడిబర్డ్' దేని పేరు.

(7) అల్—అక్సా మసీదు ఎక్కడ ఉన్నది.

(8) 1975లో ఫాల్కే అవార్డు పొందిన వ్యక్తి పేరు ఏమి?

(9) 'ఆలిస్ ఇన్ వండర్ లాండ్' రచయిత పేరు ఏమి?

(10) ఆల్ ఫ్రెడ్ నోబుల్ కనుగొనినది ఏది.

**జవాబులు:**

(1) చంద్రగుప్త విక్రమాదిత్య. (2) ధృవ. (3) రాగి. (4) పాలరాయి. (5) రుద్రమదేవి. (6) కీటకం పేరు. (7) జెరూసలెం. (8) బి.ఎన్. రెడ్డి. (9) లేవిస్ కారోల్. (10) డైనమెట్.

—నిర్వహణ: నెమలి రాంచందర్ రావు

## దివ్య గురించి శ్రీదేవి ఎంక్వయిరీ

దివ్యభారతి చిత్రసీమలో ప్రవేశించి దాదాపు మూడేళ్ళు కావస్తోంది. ఆమెకి శ్రీదేవికీ దగ్గరి పోలికలున్నాయని అందరూ అన్నారు శ్రీదేవి తప్ప! కాని, ఈమధ్యే అంది శ్రీదేవి 'దివ్యభారతి అనే అమ్మాయెవరో అచ్చం నాలాగే ఉంటుందిట కదా' అని! ఇంతవరకు శ్రీదేవికి దివ్య గురించి ఎవరూ చెప్పలేదో లేక శ్రీదేవికే పట్టించుకునే తీరిక లేకపోయిందో మరి!



## పూజాబేడీ ముద్దులు

'విషకన్య' చిత్రంలో పూజాబేడీ, కునాల్ గోస్వామి అనేక ముద్దుల సీన్లలో నటించారట! 'ముద్దు పెట్టుకున్న ప్రతీసారీ పూజాబేడీ తన్మయత్వంతో లీనమై పోయేది. చివరికి నేనే 'కట్' చెయ్యాల్సి వచ్చేది ఆ ముద్దుని! అంత అద్భుతంగా చుంబించగలదామె' అన్నాడు కునాల్ గోస్వామి.

చెప్పవల్సిన అవసరం లేదనుకుంటాను.

కానీ, ఆ అందమైన ''టెలిఫోన్ అమ్మాయి' అవివాహితని, అదే రోజు సూరిబాబు రైల్వే స్టేషన్లో పరుగెత్తే సమయంలో ఆమె తన స్నేహితురాలైన వనజకి ఎస్.టి.డి కాల్ ద్వారా ''సక్సెస్ — కంగ్రాచ్యులేషన్స్'' అంటూ ఓ పావుగంట సేపు మాట్లాడినట్లు పాపం సూరిబాబుకి ఇంతవరకూ తెలీదు.